# ఆడ బ్రతుకు

**జె. రాఘవేంద్రరావు**

పరంధామయ్యగారూ, కొడుకు రామారావూ, భోజనం చేస్తున్నారు. కోడలు జానకి వడ్డిస్తోంది.

"ఈ వంకాయకూర స్వర్గానికి మెట్లు కడుతోంది" అన్నాడు పరంధామయ్య కొడుకువైపు చూసి.

రామారావు చాటుగా జానకివైపు చూసి చిరునవ్వు నవ్వేడు. జానకి కళ్ళు తళతళా మెరిసేయి.

"అ - క్రొత్తోక వింత - పాతోక రోత అన్నారు" అని దీర్ఘం తీసింది పరంధామయ్యగారి భార్య మాణిక్యమ్మ, పూజ చేసుకుంటూ.

"ఏడిసేవులెద్దూ! నువ్వు వంట చేసినంత కాలం, నేను తృప్తిగా భోజనం చేసింది ఒక్క రోజూ లేదు."

"నెల రోజులు రావలసిన పోపు సామానులు, పదిహేను రోజుల్లో ఖర్చు పెడితే సరి, నేను చేసిందీ సంతర్పణ వంటలాగే ఉంటును" అని రుసరుసలాడుతూ హారతి వెలిగించింది మాణిక్యమ్మ. రామారావు తల వంచుకున్నాడు. జానకి కళ్ళనిళ్లు తుడుచుకుంది.

ఇంతలో 'టెలిగ్రామ్' అని కేక వినబడింది. రామారావు గభాలున లేచి, చెయ్యి కడుక్కొని వెళ్లి వీధి తలుపు తెరిచేడు. వణుకుతున్న చేతులో టెలిగ్రాం తీసుకొని సంతకం పెట్టి, బంట్రోతును పంపేసి, హాలులోకి వచ్చి కవరు చింపి, ఆత్రుతగా చూసేడు.

"నాన్నకు పక్షవాతం చెల్లెల్ని అర్జెంటుగా పంపవలెను—మాధవరావు"

అది జానకి అన్నగారిచ్చిన టెలిగ్రాం రామారావు, ఒక్క నిట్టూర్పు విడిచి, అప్పుడే చెయ్యి కడుక్కొని వచ్చిన తండ్రి చేతికిచ్చేడు. జానకి, మాణిక్యమ్మ, ఇద్దరూ అడిగితే ఏమి అశుభవార్త వినవలసివస్తుందో అని, వెలవెలబోతూ నిలబడిఉన్నారు

"వియ్యంకుడుగారికి పక్షవాతం వచ్చిందట కోడల్ని అర్జెంటుగా పంపమన్నారు" అన్నాడు పరంధామయ్య, భార్యవైపు చూసి జానక్కి నెత్తిమీద పిడుగుపడ్డట్టయింది. కళ్ళు చీకట్లు క్రమ్మేయి వంటనే తన గదిలోకి పోయి, మంచంమీద పడిపోయింది

అలా ఎంతసేపుందో కాని, "అమ్మాయీ" అన్న పిలుపు, నూతి అడుగుననుండి వచ్చినట్లు వినబడి కళ్లు తెరిచింది ఎదురుగా మామగారు నిలబడిఉన్నారు. జానకి సిగ్గుపడుతూ లేచి, మంచం దిగి ప్రక్కగా నిలబడింది.

"మీ నాన్నగారి కేమీ ఫర్వాలేదు - ఖంగారు పడకు ఇలా చూడు- అబ్బాయికి సెలవు దొరకదట - నిన్ను మూడు గంటల బండి ఎక్కిస్తాడు - వెళ్ళగానే ఉత్తరం రాయి, ఎలా ఉందో - అన్నట్లు - కట్నం బాపతు మూడు వేలివ్వాలిగా—అవి కనక ఇప్పుడు వసూలు చేసుకోపోతే చాలా కష్టం. నువ్వు కనక ఆ డబ్బు పట్టుకొచ్చేవంటే వెంటనే ఒక ఎకరం భూమి కొంటేస్తాను నీ పేర నీకు పసుపూ కుంకుమా కింద సరిపోతుంది - ఏమంటావ్?" అన్నాడు పరంధామయ్య, కోడలి ముఖంలోకి చూస్తూ.

జానకి అంతులేని వేదనతో మూల్గింది.

రామారావు జానకిని మూడు గంటల బడిలో, ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కించేడు. "మీరు కూడా రాకూడదూ?" అని దీనంగా అడిగింది జానకి.

రామారావు ముఖం ప్రక్కకి త్రిప్పుకొని "సెలవు దొరక లేదు. ఏం చెయ్యమంటావు చెప్పు?" అన్నాడు. రైలు కూత వేసి కదిలింది. జానకి ఒక్క నిట్టూర్పు విడిచింది.

రైలు వేగంగా పోతోంది. టెలిగ్రాఫ్ స్తంభాలు వెనక్కి పరుగెత్తుతున్నాయి. పొలాలు, చెరువులు, అడవులు, వెనకబడిపోతున్నాయి కిటికీదగర కూర్చున్న జానకి వీటినన్నిటిని చూస్తోంది కాని, ఆమె మెదడు వాటిని గ్రహించడం లేదు స్టేషన్లలో రైలు ఆగడం, జనం ఎక్కడం, దిగడం—యివేమీ ఆమె గమనించడం లేదు చివరకు ఒక పిల్లతల్లి ప్రక్కకు జరగమని తన భుజంమీద, బరువుగా చెయ్యి వేసినప్పుడు, జానకి యీ లోకంలోకి వచ్చింది. తాను వెళ్ళేసరికి తండ్రి బ్రతికిఉండడేమో నన్న ఆలోచన, మెదడులో మెరుపులా మెరిసింది గుండె 'జలు'మంది కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగేయి, గొంతుకలోకి దుఃఖం ముంచుకొని వచ్చింది ప్రక్కవాళ్ళు చూస్తారేమో నన్న భయంతో, పమిటి కొంగు నోట్లో కుక్కుకొని, కిటికీలోంచి బయటకు చూస్తూ కూర్చుంది.

జానకి తండ్రి అందరిలాంటి తండ్రి కాడు ఆమెకు మూడవ ఏటనే తల్లి పోయింది అప్పటినుంచీ తండ్రే తల్లి అయి పెంచేడు. ఆమెకోసం మళ్ళీ పెళ్లి చేసుకోవటం మానేసేడు. పిల్లకి పోషణ బాగా జరగడం లేదని, ఉద్యోగంలోంచి, ఎంతో ముందే రిటైరయిపోతూడు పాలు పట్టడం- నీళ్లు పోయడం, పడుకోబెటి జోకొట్టడం, ఏడుస్తున్నప్పుడు గంటలకొద్దీ భుజంమీద వేసుకొని త్రిప్పడం - ఈ పనులన్నీ యితరులమీద పెట్టకుండా తానే చూస్తూ కంటకి రెప్పలా కాపాడుకుంటూ వచ్చేడు. ఈ సంగతులన్నీ పొరుగింటి సుబ్బమ్మగారు చెపుతూంటే విని జానకి, జన్మజన్మాలకి తండ్రి ఋణం తీర్చుకోలే ననుకుంది. కొస్త జ్ఞానం వచ్చినప్పటినుంచీ, తండ్రి చేసిన చాకిరి ఆమె ఎన్నటికీ మర్చిపోలేదు రాత్రిళ్లు వెన్నెలలో ప్రక్కలో దగ్గరగా పడుకోబెట్టుకొని నిద్రపోయేదాకా కథలు చెప్పే

---

## ప్రజ్ఞాచక్షువు: డాక్టర్ హెలెన్‌కెల్లర్

న్తూఉంటుంది. తాను మెల్లగా ఒక్కొక్క వాక్యాన్నే ఉచ్చరిస్తుంది

ఆమె నాలుగు నెలలు పర్యటించ దలచుకొన్నది లండను, రోము, కైరో, హాంగ్ కాంగ్, నగరాలను దర్శించటములో కొన్ని గంటల క్రింద గారిపోయినవి. కాని బొంబాయి కలకత్తా ఢిల్లీ కరాచీ, రంగూన్ మణిలా, టోకియోలలో వాస్తవమైన కృషిజరుగుతుందని ఆశించబడ్డది

'అంధత్వము కలుగకుండా ఉండే ఉపాయాలను సాధించాలని సంకల్పించాను కాని అది అసాధ్యమేమో! నేను వృద్ధురాలనై పోతున్నాను అని ఆమె తనను దర్శించ వచ్చిన వారితో అంటూఉంటుంది

ఆమె తన 75వ జన్మదినోత్సవము నాటికి తిరిగి స్వస్థానము చేరుకొనవలెనని సంకల్పించింది ఆమె తన దేశమునకు మరలిపోయే ముందు మూకబధిరాంధుల అభ్యుదయానికై ఒక ప్రణాళికను భారతప్రభుత్వానికి సమర్పించుతుందని ఆశించబడుచున్నది.

ప్రపంచఖ్యాతి గాంచిన పదిమంది మహిళలలో డాక్టర్ (మిస్) హెలెన్ కెల్లర్ ఒకరు.

★

కావాలు. బజారులో, కొత్త డిజైను గుడ్డ వస్తే చాలు వెంటనే కొని గౌనులు కుట్టించే వాడు ఆమెకోసం తండ్రి కొన్న బొమ్మలు గాజువీ, కొయ్యవీ, సెల్యులాయిడ్‌వీ అన్నీ ఒక కొవిడిపెట్టె నిండాయి

జానక్కి ఏడవ ఏడు వచ్చేక బళ్ళో వేసేరు. ఉదయమే నీళ్లు పోసి కాఫీ ఇచ్చి, ఎత్తుకొని తీసుకొని వెళ్లి తండ్రి స్కూలు దగ్గిర దిగబెట్టేవాడు. మళ్ళీ స్కూలు విడిచి పెట్టేసరికి గేటుదగ్గిర హాజరుగా ఉండే వాడు. తన తోటి పిల్లలందరూ నడిచి పోతూంటే, తనని తండ్రి ఎత్తుకొని తీసుకు వెళ్ళడం జానక్కి చిన్నతనంగా ఉండేది. "నేను నడుస్తాను నాన్నా!" అంటే "ఒద్దులే అమ్మా! నీకు కాళ్ళు నొప్పెడ తాయి" అనేవాడు.


జానకి హైస్కూలులో చేరిన తర్వాత కూడా, స్కూలుదగ్గిర దిగబెడితే కాని తండ్రికి తోచేది కాదు. తండ్రి తోడు రావడం సిగ్గుగా ఉండేది ఒక రోజున ధైర్యంచేసి "నాన్నా! ఇవాళనుంచీ, నేనూ పక్కింటి శారదా కలిసి వెడతాం స్కూలుకి" అంది జానకి. తండ్రి ముఖం వెంటనే వివర్ణమయింది. అలా ఎందు కయిందో ఆమెకు పెద్దయేవరకూ తెలియ లేదు. ఆమె పరీక్ష ప్యాసయిందని విన్నప్పు డల్లా బ్రహ్మానందభరితుడయేవాడు. అన్న గారు, ప్యాసయేనని చెప్పినప్పుడు "సంతోషం" అని ముక్తసరిగా అనేవాడు ఎంగువల్లో! జానకి స్కూలు ఫైనలులోకి వచ్చింది. అన్నగారు కాలేజీలో చదువు తున్నాడు. తండ్రి, అతనికి మంచి పేంట్లూ, అవీ కుట్టించేవాడు కాదు కాని జానక్కి మాత్రం లంగాలూ ఓణీలు రకరకాలు తెచ్చే వాడు. ఈ పక్షపాతం ఆమెకే కష్టంగా ఉండేది. ఒకరోజున జానకి స్నానంచేసి వచ్చేసరికి హాలులో తండ్రి అన్నగార్ని తీవ్రంగా మందలించడం వినబడింది "అబ్బాయీ! చూడు దానికి పసితనంలో నే మీ అమ్మ పోయింది. అప్పటినుంచీ దాన్ని ఎన్ని యిబ్బందులుపడి పెంచేనో నీకు తెలుసు. దాని మనస్సుకు చిన్నమెత్తు బాధ కలగడం కూడా నేను ఓర్చలేను. నేను పోయిన తర్వాత కూడా, నువ్వు దాన్ని నేను మాస్తున్నట్లు మాడకపోతే, స్వర్గంలో ఉన్నా సరే - నా ఆత్మకి శాంతి ఉండదు. ఈ సంగతి జ్ఞాపకం ఉంచుకో - ఇదిగో - ఈ ఏభై రూపాయలూ పట్టుకెళ్లి నీ క్కావలసిన బట్టలు కుట్టించుకో. నేను నిన్ను నాతో సమానంగా చూసుకుంటాను. జానకి నాకు అంతకంటె చాలా ఎక్కువ" ఈ మాటలు వింటూంటే జానక్కి, కృత జ్ఞతతో కళ్ళు చెమ్మగిలేయి.

జానకి స్కూలు ఫైనలు చదువుతూఉండ గానే ఒక పెద్దచిక్కు వచ్చింది. ఆమె రోడ్డుమీద వెడుతూంటే కాలేజీ పిల్లలు మారుపేరు పెట్టి బిగ్గరగా అనడం మొదలు పెట్టేరు ఆమెకు చచ్చేటంత సిగ్గయిపో యింది విపరీతమైన అసహ్యం కలిగింది తండ్రి ఎంత గారాబంగా పెంచినా స్త్రీఅయి పుట్టిన పాపంచేత, యీ విధమైన అవమానానికి గురికావలసి వచ్చిందన్న బాధ మొదటిసారిగా, ఆమె హృదయంలో కలి గింది తండ్రితో చెపుదామనుకుంది. తీరా చెపితే ఆయన ఎంత బాధపడతాడో అని సందేహించి ఊరుకుంది. కాని యిది అన్న గారికి తెలిసింది. ఒక రోజున, అలా అంటున్న వాడిని పట్టుకొని కెంకుకొట్టేడు. ఆ సాయంకాలం తండ్రితో యిక చెల్లెల్ని బడికి పంపడానికి వీలులేదని చెప్పేడు. తండ్రి జరిగినదంతా విని "అబ్బాయీ! చెల్లెలి గౌరవాన్ని కాపాడినందుకు నిన్ను అభినందిస్తున్నాను నువ్వు దాన్ని ఎప్పుడూ అంతే ప్రేమగానూ చూస్తూ ఉండాలిసుమా" అని కొడుకు భుజం తట్టి జానకి దగ్గరకు వచ్చేడు. తండ్రి తన యిష్టానికి వ్యతిరే కంగా మాట్లాడటానికి జంకుతాడని ఎరు గున్న జానకి, తనంతట తానే యిక చదువు మానేస్తానని చెప్పింది. తండ్రి "నీయిష్టం" అని నిట్టూర్పు విడిచేడు.

చదువు మానేసి యింట్లో ఉంటే జానక్కి ఏమీ తోచేది కాదు. ఏదో బెంగగా ఉండేది. ఒక రోజున పొరుగింటి పుల్లమ్మగారు "ఏమయ్యా! పిల్లని, గజ్జెల గుర్రంలా యింకా ఎంతికాలం పెంచు తావు? ఇక పెళ్ళి చెయ్యవా ఏమిటి?" అని అడిగింది. తండ్రికి ముఖంలో కత్తివేస్తే నెత్తురుచుక్క లేదు. కాని అప్పటినుంచీ ఆయన పెళ్లి సంబంధాలకోసం కాళ్ళకు బలపం కట్టుకొని తిరిగేడు. చిత్రం ఏమి టంటే ప్రతి సంబంధంకోసం, గట్టి ప్రయత్నించేసేవాడు. తీరా నిశ్చయమయ్యే


## వాటర్‌ప్రూఫ్, సెల్ఫ్‌వైండింగ్ మరియు
## దయలుమీద తారీఖును చూపును

ఒక వాచీలో సుందరమైన ఆకారము సరియైన నడకల కంటె యింకా ఎక్కువ మీకు కావాలన్న, ట్యూడర్ ప్రిన్స్ ఆయిస్టర్ డేట్ లేక అదే తరగతిదైన ప్రిన్ సెస్ ఆయిస్టర్ డేట్‌లను చూడండి వీని యంత్రములు నీరు దుమ్ము. ధూళి మరియు మానెలమండి శాశ్వతముగ సురక్షితమైనవి. రోలెక్స్ వారిచే పేటెంట్ చేయబడి దక్కాముక్కలకు తట్టుకునే 'రోటారు' మరలతో యివి వాటంతటవే కీ యిచ్చుకొనును. ఇంతేకాక, యీ రెండూ తారీఖును దయలుమీద వాటంతటవే స్పష్టముగ చూపును.



R.736

అవి రోలెక్స్ తయారులు

రోలెక్స్‌వారి మిక్కిలి ఖచ్చితమైన వాచీలను తయారుచేయు అర్ధశతాబ్దపు అనుభవము ట్యూడర్ వాచీలలో ప్రతిబింబి స్తున్నది. మావద్దనున్న అన్నిరకముల ట్యూడర్ వాచీలను వచ్చి చూడండి మీరు రాలేనిచో వాచీ బొమ్మలుగల చిన్న పుస్తకము పంపెదము.

ట్యూడర్
వాచీలు
జెనీవా (స్విట్జర్లెండ్)లో
తయారైనవి

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు

# ★ ఆడబ్రతుకు ★

లక్షణాలు కనబడితే, విలవిలలాడేవాడు, తగిన సంబంధం కాదని తప్పిపోతే, నిట్టూర్పు విడిచేవాడు.

ఆఖరున, జానకి మామగారు, అత్తగారూ, భర్తా వచ్చేరు పెళ్ళిచూపులకు. ముగ్గురూ ప్రశ్నలవర్షం కురిపించేరు. నీ పేరేమిటి? ఎంతవరకూ చదువుకున్నావు? వంటచేయడం వచ్చా? ఇంగ్లీషు పేపరు చదువగలవా? సంగీతం వచ్చా? హిందీ పాటలు పాడగలవా? కొస్త లేచి ముందుకు నడు? మళ్లీ వెనక్కి రా! అలా ఒంటికాలి మీద నిలబడతావేం? అదిగో! ఆ గోడమీది అక్షరాలేమిటి?—ఈ యక్ష ప్రశ్నలు వింటూంటే జానక్కి అరికాలిమంట తల కెక్కింది. అభిమానంతో కళ్ళవెంబడి వచ్చే నీళ్లు బలవంతంగా ఆపుకొని తండ్రివైపు దీనంగా చూస్తూంటే ఆయన గిలగిలలాడి పోయేడు.

చివరకి ఆ సంబంధం నిశ్చయమైంది - నాలుగు వేలు కట్నం - లాంఛనాలు [illegible] యిరా. జానకి మామగారు, వాళ్ళ ఊరు వెళ్లి పురోహితుడిచేత, ముహూర్తం పెట్టించి తెలియజేస్తామన్నారు. పెళ్లివారు వెళ్ళగానే, జానకి యింక ఉక్రోషం ఆపుకోలేక తండ్రి ఒడిలో పడి వెక్కివెక్కి ఏడుస్తూ "గొడ్డును పరీక్ష చేసినట్లు చేసేరు. పైగా నాలుగు వేలు, పుచ్చుకుంటున్నారు. ఇంతకంటె అన్యాయం ఏం ఉంటుంది? నాన్నా" అంది.

"అంతేనమ్మా! ఏం చేస్తాం? ఇందులో ఉన్న అన్యాయం ఎవరికీ తలకెక్కడం లేదు. చదువుకున్న వాళ్ళలోనే యిది మరీ ఎక్కువగా ఉంది" అని తండ్రి నిట్టూర్పువిడిచేడు. పది రోజులైనా పరంధామయ్యగారి దగ్గరనించి ఉత్తరం లేకపోయేసరికి, తండ్రి ఖంగారుపడి, హైదరబాదు వెళ్లేడు. జానక్కిమాత్రం యింత అవమానంతో పెళ్లిచేసుకోనేకంటె ఆజన్మాంతం బ్రహ్మచారిణిగానే జీవిస్తే మంచిదనిపించింది. మర్నాటిసాయింకాలా నికి, తండ్రి తిరిగివచ్చేడు. అన్నగారు హడావిడిగా "ఏంజరిగింది?" అని అడిగేడు.

"ఏముంది? వాళ్లకు ఎవరో ఎనిమిదివేలిస్తామని వచ్చేరుట. అందుకని, మనల్ని యింకోసంబంధం చూసుకోమన్నారు" అని తండ్రి యింకా ఏదో చెప్పబోతూండగా, అన్నగారు అడ్డువచ్చి "పిల్లి ఆశకి అంతులేదనుకుంటాను. నిశ్చయం చేసుకున్న తర్వాత డబ్బుకోసం గడ్డితిని మాట తప్పిపోయే ముదనష్టపు సంబంధం తప్పిపోతేనే మంచిది" అన్నాడు.

తండ్రి కొస్తదగ్గి "ఎనిమిదివేలూ నేనే యిస్తానని చెప్పి ఒప్పించి, ముహూర్తం పెట్టించుకొనివచ్చేను. పెళ్లినాడు నాలుగువేలివ్వడం, తరవాత కొర్యంలోపుగా మిగిలిన డబ్బు యిచ్చేటట్టునూ ఒప్పందం" అన్నాడు.

అన్నా, చెల్లెళ్ళిద్దరూ ఆశ్చర్యపడ్డారు. "ఆడపిల్లని కన్నంతమాత్రాన పౌరుషం లేకుండా ఎంత అవమానాన్నైనా సహించవలసినదేనన్నమాట! నువ్వు చేసినపని నాకెంతమాత్రం యిష్టంలేదు. నీ యిష్టం. దానిష్టం" అని చిరాకుపడుతూ అన్నగారు చివాలున బయటికి పోయాడు.

పెళ్లిలోకూడా మగపెళ్లివారు పెట్టిన యిబ్బందులకు లెఖ్ఖలేదు. చీటికీ, మాటికీ తగాదాయే. అన్నగారు తారాజువ్వలా లేచేవాడు. పేచీ వచ్చినప్పుడల్లా తండ్రి

(52 వ పేజీ చూడుడు)



అందరికి అది మంచిది...
* ఎందుచేతనంటే అది శుద్ధమైనది
* ఎందుచేతనంటే అది పుష్టికరమైనది
డాల్డా వనస్పతి
½ పౌను, 1 పౌను, 2 పౌన్లు, 5 పౌన్లు మరియు 10 పౌన్లు డబ్బాలలో భారతదేశంలో అన్నిచోట్లా దొరుకును.
HVM. 239-50 TL

# ★ ఆడ బ్రతుకు ★

(31-వ పేజీ తరువాయి)

చేతులలా గెడ్డంపట్టుకొని, ఆఖరుకు మగపెళ్లి వారివంటవాణ్ణి, ముత్తైదువునూకూడా బ్రతిమాలవలసి వచ్చింది.

వాళ్లకు మిగిలిన నాలుగువేలూ కార్యం నాటికేనా యిచ్చేయాలని తండ్రి పట్టుదల. కాని పెళ్లికే, ఆరువేలు పైన అయిపోయింది. డబ్బు పుట్టడంలేదు. మిగిలిన ఆకాస్త ఇల్లూ తనఖా పెడదామన్నా, అప్పివ్వడానికి ఎవ్వరూ సిద్ధపడడంలేదు. పెళ్లయి ఏడాది దాటింది. చుట్టుప్రక్కలవాళ్లు "ఇంకా ఎన్నాళ్లుంచుకుంటావయ్యా యీడొచ్చిన పిల్లని? ఆ కాస్త శుభకార్యం, అయిందనిపించి, అత్తారింటికి పంపేయక" అని అడపా తడపా అంటున్నారు. ఎద్దుపుండు కాకికేమి తెలుస్తుంది? చివరకి పరంధామయ్యగారు, ఏ కళనున్నాడో కాని, ముందు వెయ్యి రూపాయిలిస్తే, వచ్చి కార్యం చేసుకుంటామనీ, మిగిలినది తర్వాత యివ్వవచ్చనీ, కబురుచేసేరు. తండ్రి ఎగిరి గంతేసేడు. మార్వాడీకి, ఎలాగో నచ్చచెప్పి, యిల్లు తనఖాపెట్టి, ఒక వెయ్యిరూపాయలు తెచ్చి కార్యం అయిందనిపించేడు.

అత్తవారింటికి వెళ్లేసరికి జానక్కి మామగారి దయకు కారణం తెలిసింది. అత్తగారు మంచం ఎక్కింది. కాచిపోసేందుకు యింట్లో ఆడెవర్కూ లేరు. పుట్టింటిలో పువ్వులలో పెరిగిన జానక్కి అత్తవారింటిలో అడుగు పెట్టేసరికే, వంటపని, యితర చాకిరీ తగిలింది. అగోమయావస్థలో పడిపోయింది కాని, తనని పంపేటప్పుడు తండ్రి చెప్పిననీతులూ, చదివిన చదువూ సాయపడ్డాయి జానక్కి. పటుదలతో వంట చేయడం నేర్చుకుంది. అత్తగారికి చాకిరి విషయంలో కూడా, కొంచెమైనా లోపంరాకుండా, చేసింది. మొదటి ఆరు నెలలూ విశ్రాంతి అన్నది ఎరగదు. ఈ విషయం, తండ్రికి తెలిస్తే బాధపడతాడని, కులాసాగానే ఉన్నానని మాత్రం ఉత్తరాలు వ్రాసేది. అప్పటికి ఒకసారి తండ్రి వచ్చేడు. ఆయనను మభ్యపెట్టడానికి జానకి ఎంతో నాటకమాడవలసి వచ్చింది. మామగారు మిగిలిన డబ్బువిషయం ఖచ్చితంగా అడగడంవల్ల, తండ్రి చిన్నబుచ్చుకొని వెళ్లిపోయాడు. ఆ డబ్బు పూర్తిగా యిచ్చేసేవరకూ, అక్కడకు రావడానికి ముఖం చెల్లడంలేదని బెంగపెట్టుకోవద్దని రాసేడు. —ఇంతలో యీ ప్రమాదం.

జానకి ఆలోచనల్లోంచి, యీ ప్రపంచంలోకి వచ్చేసరికి రైలు కొండపల్లి స్టేషను వదిలి పెట్టింది. బెజవాడ దగ్గర పడుతోంది.

ఆమె గుండె దడదడా కొట్టుకుంటోంది. తండ్రి ఎలా ఉన్నాడో తాను వెళ్లేవరకూ బ్రతికిఉంటాడా? - వళ్లంతా ముచ్చెమటలు పోసేయి. లేవబోయింది. కాళ్లు దడదడలాడేయి.

రైలు బెజవాడస్టేషనులో ఆగింది. జానకి రైలు దిగి ప్లాటుఫారంమీద నిలబడింది. తనకోసం, ఎవ్వరూ రాలేదు. నాన్నకి ఎలా ఉందో? స్టేషను బయటికి వచ్చి రిక్షాలో కూర్చుంది. శరీరంకంటె మనస్సు ముందు యింటివైపు పరుగెత్తుతోంది. ఆందోళన, ఆవేదన, ఆతురత, ఆమెని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. రిక్షా ఆగింది. తలుపు తెరచుకొని అన్నగారు బయటికి వచ్చేడు. ఆమెని చూచి అమాంతంగా, కౌగలించుకొని "జానా! నాన్న వెళ్లిపోతున్నాడు" అని బావురుమన్నాడు. ఆతర్వాత ఏం జరిగిందో జానక్కి చాలాసేపటివరకు తెలియదు. స్పృహ వచ్చేసరికి తండ్రి మంచం మీద కూర్చొనిఉంది. ఆయన మరణోన్ముఖుడై ఉన్నాడు. కన్నులు తెరిచి ఉన్నా చూడటంలేదు. జానక్కి దుఃఖం, ఉప్పెనలా ఉబికివచ్చింది. తండ్రిమీద పడి గొల్లుమంది.

తండ్రి పోయిన మూడో రోజునేనా జానకి పచ్చి మంచినీళ్లు పుచ్చుకోలేదు. అన్నగారు బ్రతిమాలేడు. వదినగారు బ్రతిమాలింది. చుట్టుప్రక్కలవాళ్లు బ్రతిమాలేరు. ఏమీ లాభం లేకపోయింది. మంచాన్ని అంటిపెట్టుకుని నిర్జీవంగా పడి ఉంది. సాయంకాలానికి అత్తగారూ మామగారూ ధర్డ్ వచ్చేరు. సంగతి విని అత్తగారు మందలిస్తే లేచి కొద్దిగా ఎంగిలిపడింది. మరునాడు మధ్యాహ్నం హాలులో అన్నగారూ మామగారూ ఏదో ఘర్షణపడటం వినబడింది అయినా జానకి పట్టించుకోలేదు. సాయంకాలం మూడు గంటలకి, అత్తగారు వచ్చి "అమ్మాయీ! మేము వెడుతున్నాం! నువ్వు బెంగపెట్టుకోకు. ఆయనకేం మహారాజు! ఏదో వెళ్లిపోయాడు. చూడు! నువ్వు వచ్చేటప్పుడు కట్నం బాపతు, మిగిలిన మూడు వేలూ, మీ అన్నయ్యని గట్టిగా అడిగి తేవాలనీ - లేకపోతే- చూడూ! మీ మామగారెంత కోపిష్టో నీకు తెలుసుగా!" అని వెళ్లిపోయింది. జానకి నిర్లిప్తతతో వింది. ఆ మాటలు ఆమెకు సరిగా బోధపడలేదు. ఆమె వారిని గుమ్మందాకా సాగనంపాలన్న సంగతికూడా గుర్తించలేదు.

తండ్రిపోయిన నక్షత్రం చెడ్డదవడంవల్ల, యిల్లు ఆరునెలలు వదిలేయాలని సిద్ధాంతులు నిర్ణయించేరు. అన్నయ్యా వదినా సామాన్లు సర్దుకుంటున్నారు. రోజులు గడవడంతో జానకికి పూర్తిగా మనుష్యులలోకి వచ్చింది. కాస్త నిలదొక్కుకుంది. "ఇక ముందేం చెయ్యాలి?" అన్న ఆలోచన కలిగింది. ఇక యిక్కడ ఉండడం అనవసరం, తిరిగి తన యింటికి హైదరాబాదు వెళ్లిపోవడమే మంచిదనుకుంది. అత్తగారు వెళ్లిపోయేటప్పుడు చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చేయి. "కట్నం బాపతు డబ్బు తీసుకొని రాకపోతే" అని అత్తగారు అర్థోక్తిలో వదిలేయడం, ఆమె గుర్తుకి తెచ్చుకుంది. గుండె గుబగుబలాడింది. మామగారు పైకి ఎంత మర్యాదగా మాట్లాడినా బహు నిక్కచ్చి మనిషి. ఆగ్రహం కలిగిందంటే, ఎంతకైనా, సాహసిస్తాడు. ఆయనముందు జానకి భర్త కూడా పిల్లిలా తప్పించుకొని తిరుగుతాడు. ఇప్పుడేం చేయాలి? అన్నగార్ని మెల్లగా అడిగితే - పాపం వాడుమాత్రం యిప్పుడు, ఎక్కడనుంచి తేగలడు? - అయినా అడగక తప్పదు - వాడేం ఆలోచిస్తాడో.

హాలులో దస్తావేజులు చూసుకుంటున్న, అన్నగారిదగ్గరకు వెళ్లి నిలబడింది జానకి. విషయం ఎలా కదపాలో తెలియక బొటనవ్రేలితో నేలను రాస్తో నిలబడింది. అన్నయ్య తల పైకెత్తి "ఏం" అన్నట్లు చూసేడు.

"నేను రేపు ఆదివారం వెడదామనుకుంటున్నాను" అంది జానకి.

"సరే" అని అన్నయ్య మళ్లీ కాగితాలు చూసుకుంటున్నాడు.

"కట్నం బాపతు మూడువేలూ వచ్చేటప్పుడు పట్టుకురమ్మని మరిమరి చెప్పింది, వెళ్లేటప్పుడు మా అత్తగారు"

అన్నగారి పరధ్యానం మాయమైంది. నిదానంగా జానకి ముఖంలోకి చూస్తూ "ఆ సంగతి మొన్న మీ మామగారికి చెప్పేనుగా? మూడువేలు కాదుకదా మూడు దమ్మిడీలుకూడా ఆశించక్కరలేదని" అన్నాడు.

"నాన్న యిస్తానని ఒప్పుకున్నాడుగా అన్నయ్యా! ఇప్పుడు ఆయన లేడుగదా అని ఎగవేయబోతే వాళ్లు ఊరుకుంటారా? మా మామగారి సంగతి నీకు తెలుసుగా ముక్కుమీద ఉంటుంది కోపం" అంది జానకి, భయపడుతూ.

"ఊరుకోపోతే ఉరిపెట్టుకోమను. నా దగ్గర ఒక్క రాగిదమ్మిడీకూడా లేదు - నేనేమీ యివ్వలేను. - నన్ను విషయంలో బాధపెడితే లాభం లేదు"

జానక్కి తనపరిస్థితినిగురించి అన్నగారికి ఎలా నచ్చచెప్పాలో బోధపడలేదు. ఆలోచిస్తోంది. ప్రక్కగదిగుమ్మందగ్గిర వదినగారు వచ్చి నిలబడింది, అన్నా చెల్లెళ్ళసంభాషణ వినడానికి.

"అన్నయ్యా! పోనీ ఒక ఉత్తరం రాసియి!

చేస్తానని. లేకపోతే నాకక్కడ చాలా అవమానం జరుగుతుంది" అంది జానకి దీనంగా.

"అలా కుదరదు! ఉత్తరం రాసిస్తే నాళ్లు గోళ్లూడగొట్టి వసూలు చేస్తారు. ఇప్పటికే మామగారు యిల్లంతా గోకిపెట్టేరు నీకు. ఆశకు అంతుండాలి. అయిందేదో అయింది. ఇంకేనా, మా మానాన మమ్మల్ని బ్రతకనియ్యి మాతల్లీ" అని రుంజుకుంటూ వదినగారు వంటింట్లోకి వెళ్లిపోయింది.

అభిమానవతియైన జానక్కి దుఃఖం ఒక్క పెట్టున ముంచుకొని వచ్చింది." అంతేనా! అన్నయ్యా" అంది బిగ్గరగా. అన్నగారు తలవంచుకొని జవాబియ్యలేదు.

"సరే! నాకు పుట్టింటిఋణం నాన్నతోనే తీరిపోయింది. పోయి వాళ్ల కాళ్ళమీదే పడతాను - ఇక నీగడప తొక్కను. నీయింట్లో పచ్చి మంచినీళ్లుకూడా పుచ్చుకోను" అని జానకి చివాలున లేచి తన గదిలోకివెళ్ళి సామాను సర్దుకుంది. వీధిలోకి వచ్చి ఒక సైకిల్ రిక్షా పిలిచి సామాను అప్పగించింది. "వెడుతున్నాను అన్నయ్యా - వెళ్లొస్తానమ్మా వదినా" అని వీధిలోకి నడిచింది.

అన్నగారూ, వదినగారూ, యిద్దరూ యీ హఠాత్పరిణామానికి నివ్వెరపోయారు. "నీకు మూడుగంటలదాకా రైలు లేదు. ఇప్పటినుంచీ వెళ్లడం ఎందుకే జానా" అన్నాడు అన్నయ్య బాధగా. ఒక్క క్షణంపాటు అన్నయ్యలో తండ్రిని చూసింది జానకి. "బాపురు"మని ఏడవాలనిపించింది. కాని నిగ్రహించుకొని, అన్నయ్యవైపు పెడముఖంపెట్టి, రిక్షాలో కూర్చుని "పోనియ్యి" అంది.

ఆడవాళ్ల వెయిటింగ్ రూమ్‌లో కూర్చుని రైలుకోసం నిరీక్షిస్తోంది జానకి. అవమానం, దుఃఖం, ఆవేదనలతో హృదయం ఉడికిపోతోంది. కళ్ళు మంకెనపువ్వుల్లా ఎర్రబడ్డాయి. ఇంతలో అన్నగారు వచ్చేడు, టిఫిన్ కారియర్‌తో అన్నం పట్టుకొని.

"నా కక్కరలేదు. పట్టుకుపో!" అని పిచ్చిదానిలా అరిచింది జానకి. అన్నగారు తెల్లబోయాడు. చుట్టూ ఉన్నవాళ్లు ఆశ్చర్యపడ్డారు.

"పోనీ యీడబ్బు తీసుకో" అని మూడు పది రూపాయల నోట్లు యివ్వబోయేడు అన్నగారు.

"నా కవసరం లేదు. నువ్వు వెళ్లిపో" అని జానకి బాత్‌రూములోకి పోయి తలుపు వేసుకుంది.

రైలు వచ్చింది. జానకి మూడో తరగతి ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కి కూర్చుంది. గార్డు విజిల్ వేసి పచ్చజెండా ఊపేడు. రైలు కదిలింది. జానక్కి కన్నీటి తెరలమధ్య నుంచి, ప్లాటుఫారంమీద దిగాలుపడి చూస్తూ నిలబడ్డ అన్నగారు మసక మసకగా కనబడ్డాడు. ఆమె గుండె కలుక్కుమంది.

జానకిని రైలులో ఉన్నంతసేపూ ఆవరించిన స్తబ్ధత్వం, హైదరాబాదులో రైలు దిగి జట్కా ఎక్కేటప్పటికి దిగిపోయింది. ఇంటికి వెళ్ళాక ఏం జరుగుతుందో నన్న కొత్త భయం పట్టుకుంది. గుండె గబగబా కొట్టుకుంటోంది. ఇల్లు దగ్గిరైనకొద్దీ ఆవేదన అంతకంతకు పెరిగిపోతోంది. జట్కా గేటు ముందు ఆగింది. జానకి, బలవంతంగా దిగి గేటు తలుపు తెరుచుకొని లోపలికి వెళ్లింది. తన యింట్లోకి తాను వెళ్ళడానికి అంత భయ మెందుకో ఆమెకు బోధపడలేదు. కాని అది తన యిల్లేనా అన్న అనుమానం వెంటనే తరుముకొనివచ్చింది.

బలహీనంగా వీథితలుపు తట్టింది. రెండు సార్లు తట్టేక, కిటికీ తలుపు తెరిచి అత్తగారు తొంగిచూచింది. ఏవో గుసగుసలు వినబడ్డాయి.

"డబ్బు పట్టుకొని వచ్చేవేమో మీ మామగారు కనుక్కోమంటున్నారు" అంది అత్తగారు నీరసంగా.

జానకి కాళ్లు గజగజలాడేయి. భయపడినంతా జరిగింది. "మా అన్నయ్యదగ్గర యిప్పుడు డబ్బు లేదుట" అంది జానకి దిగులుగా.

"ఆ డబ్బు లేకుండా యిక్కడ ఏముంత ములిగిపోయిందని పడివచ్చింది? పొమ్మను - ఆడబ్బు తెచ్చినప్పుడే తన యింట్లో అడుగు పెట్టడం" - మామగారి అరుపులు వినబడ్డాయి.


జానకి సర్వనాశనమైనా నన్న సంగతి గుర్తించింది. అయినా నిటింట ములిగేవాడు గడ్డిపరకను పట్టుకొన్నట్లుగా "నేను చెడ్డ మనిషిని కాదని నీకు తెలుసుగా అత్తయ్యా!" అంది కిటికీ కమ్ములు పట్టుకొని. అత్తగారు మాట్లాడలేదు. గుడ్లనీళ్లు గ్రుక్కుకుంది - 'నేనూ నీలాంటి నిస్సహాయురాలైన ఆడదాన్నే జానకీ' అన్నట్లుగా చూస్తూ.

"అత్తయ్యా! మీ అబ్బాయిని ఒకసారి పిలవండి" అంది జానకి, పోనీ యీ సహాయమైనా చెయ్యండి అన్నట్లు.

"వీలు లేదు. వాణ్ణి చూడటానికి వీలు లేదు మంచి ఎత్తే వేసింది. నా కొడుకును, నాలోంచి విడదీద్దామని కాబోలు - పొమ్మను - వెంటనే పొమ్మను" అని మామగారు కేక వేస్తూ వచ్చి కిటికీతలుపులు ఫడాలుమని మూసేసేడు.

ఆ యింటి తలుపులు తనకు శాశ్వతంగా మూసుకుపోయాయని జానకి గ్రహించింది. వస్తుందేమోనని భయపడ్డ ఆపదవచ్చి మీద పడినతర్వాత హృదయం తేలికపడుతుంది. జరుగుతున్నదంతా ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డ జట్కావాలాని "సామాను మళ్ళీ తీసుకువెళ్లి, బండిలోపెట్టు" అంది జానకి తీక్ష్ణంగా. ఒకసారి యింటివైపూ, తాను నీళ్ళుపోసి పెంచిన మొక్కలవైపూ దీనంగా చూచి, చకచకా నడిచి గేటుతలుపు తెరుచు


ఈ వేసవిలో ఉక్కతో బాధపడవద్దు!



ఉషా

డీ-లక్స్ పంకాలు

ఏ. సి. 36", 48", 56", 60" పరిమాణములలోను

ఏ. సి. 16" మేజా పంకాలు, - యిటునటు తిరిగే నమూనా, చుట్టు కమ్ముల రక్షణగలది లభించును.

ప్రతిష్ఠమైన నిర్మాణానికి, మన్నికకు, బాగుపనకు పేరుగాంచినవి.

సర్కిల్ సేల్సు ఆఫీసు :-

జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్

120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

తంతి : "USHAKO" : : ఫోను : 2278

మా సమీపమునందలి డీలరులను విచారించండి

# ★ ఆడ బ్రతుకు ★

కొనివెళ్లి బండిలో కూర్చుని "స్టేషను?" అంది.

ఎక్స్‌ప్రెస్ కదిలేవరకూ తాను మగవాళ్ల పెట్టిలో కూర్చున్నట్లు గ్రహించలేదు జానకి. మొదట భయపడింది. వెంటనే నవ్వుకుంది, నిండా మునిగినవాడికి చలేమిటని! కిటికీలోంచి బయటకు చూసింది. చీకటిని చీల్చుకొని రైలు మహావేగంగా పోతోంది. ఆకాశంలో కారుమబ్బులు క్రమ్ముకొని వస్తున్నాయి. చలిగాలి రివ్వు రివ్వుమని వీస్తోంది. తన మనస్థితిలాగే ప్రకృతికూడా మహాభయంకరంగా ఉందనుకుంది జానకి.

ఏడాదిక్రిందట తండ్రి ఏడెనిమిదివేలు ఖర్చుపెట్టి అగ్నిసాక్షిగా తన కొకస్థానం సంపాదించిన యింటినుంచి యీనాడు నిర్దాక్షిణ్యంగా గెంటివేయబడింది. ఆ యింట్లో కుర్చీకి, చెంబుకి, మంచానికిఉన్న స్థానంకూడా తనకు లేకుండా పోయింది. జబ్బుపడ్డ అత్తగారికి ఆరునెలలు నిద్రాహారాలు లేకుండా చాకిరీ చేసింది. పుట్టింట్లో పూచికపుల్లైనా యిక్కడిది అక్కడ పెట్టని తాను, అన్ని పనులూ కొద్దికాలంలోనే నేర్చుకొని "కోడలు వచ్చినతర్వాతే, కాస్త కడుపునిండా తింటున్నాను" అని మామగారిచేత అనిపించుకుంది. కాపరానికివచ్చిన క్రొత్తలో భర్త "జానకీ! నువ్వులేందే నేను బ్రతకలేను. నువ్వు నా జీవితానికి వెలుగువి" అనేవాడు. ఒక్కముష్టి మూడువేలరూపాయలకు కక్కుర్తిపడి, ఆ విషయాలన్నీ మరచిపోయి తనని యింట్లోంచి గెంటేసి, తలుపులు శాశ్వతంగా మూసేసేరు.

స్త్రీమీద యీ అత్యాచారం చరిత్ర మొదలైనప్పటినుంచీ జగత్తుతోనే ఉంది. త్రాగి మత్తెక్కిన ఒక చాకలివాని విభ్యాసవాదాన్ని నమ్మి రఘురాముడు సీతామహాదేవిని పూర్ణగర్భిణి అనయినా ఆలోచించకుండా కారడవులపాలు జేసేడు. కౌరవసభలో ధర్మరాజు పాంచాలిని ఆభరణమో, వస్తువోలాగ, పణంగా పెట్టి జూదమాడేడు. ఆ సభలోనే ధార్తరాష్ట్రులు ఆమెకు వస్త్రాపహరణం చేస్తున్నప్పుడు సింహబలులైన భర్తలూ, భీష్మాది కురువృద్ధులూ కళ్లప్పగించిచూస్తూ కూర్చుండిపోయారు. ఆనాటి నుండి యీనాటివరకూ స్త్రీని ఆత్మగౌరవం గల వ్యక్తిక్రింద సమాజం పరిగణించడం లేదు. స్త్రీ, పురుషుడికి, ధనకనక వస్తువాహనాదులలాటి ఆస్తివంటిది. చిన్నతనంలో తండ్రిమీద, తర్వాత భర్తమీద, ఆఖరున కొడుకుమీద ఆధారపడాలి స్త్రీ. ఇందులో ఎవరిఆగ్రహానికి గురైనా ఆమెకు అధోగతే. పురుషుడు యీ సృష్టిలో అధికారమూ, ఆనందమూ తాను తీసుకొని, అవమానమూ, అగ్రవులూ స్త్రీకి ప్రసాదించేడు.

వర్షం ధారాపాతంగా కురుస్తోంది. తుపాను గాలికి చెట్లు పెళ పెళ విరిగి పడుతున్నాయి. రైలు రొప్పుకుంటూ రోజుకుంటూ పరుగెత్తుతోంది. జానకి లేచి కిటికీ గాజుతలుపు సరిగా వేసి మళ్లీ కూర్చుంది.

ఇప్పుడు తాను తిరిగి బెజవాడ వెడుతోంది. ఇక బ్రతికిఉండగా నీ గుమ్మంలో కాలు పెట్టననీ, నీ యింట్లో పచ్చి మంచినీళ్లు త్రాగనని ప్రతిజ్ఞ పట్టి, తన కాళ్ళు తానే తెగనరుకుకొని, అన్నగారింటినుంచి వచ్చేసింది. మళ్ళీ యిప్పుడు ఏ ముఖం పెట్టుకొని అక్కడకు వెళ్లడం? అన్నగారు సహించినా, వదినగారు దెప్పకుండా ఉంటుందా? ఆ యింట్లో తనకి చిన్ననాటి మర్యాద జరుగుతుందా? తనతో రక్తం పంచుకొని పుట్టిన అన్నగారు, చెల్లెలిదీనావస్థను గుర్తించకుండా, స్వార్థంయొక్క అవధుల్ని దాటిపోలేక, తండ్రి యిచ్చిన మాట తప్పిపోయాడు. ఉదరపోషణ నిమిత్తం ఆ యింట్లో ఉండి జీవితంయీడ్చేకంటె ఉరిపోసుకొని చావడం మెరుగు.

పోనీ, అన్నగారింటికి వెళ్లక ఏ ఉద్యోగమైనా చూసుకొని స్వతంత్రంగా బ్రతికితే? తన వెర్రి గాని మగవాళ్లకే ఉద్యోగాలు దొరకని యీ రోజుల్లో స్త్రీకి; అందులోనూ స్కూలుఫైనలేనా ప్యాసుకాని దానికి - ఉద్యోగం ఎలా దొరుకుతుంది? దొరికినా, యీ పాపిష్ఠి ప్రపంచంలో తానొక్కతే ఎలా నిగ్రహించుకు రాగలదు? రోడ్డుమీద వంటరిగా ఆడది వెడుతూంటే, ఆకలిగొన్న మృగాల్లా చూస్తారు పురుషులు, యీ యిరవయ్యవ శతాబ్దంలో కూడా. ఒక స్త్రీ, స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో జీవిస్తోంటే, చూచి ఓర్వలేక కళ్లలో నిప్పులు పోసుకుంటుంది సమాజం. ఆ స్త్రీని నడిరోడ్డుమీద కీడ్చి అవమానించేవరకూ నిద్రపోదు. పోనీ సేవాసదనంలో చేరితే - వాళ్లు చదువు చెప్తారు. ఏదో పని కూడా నేర్పుతారు. మళ్ళీ పెళ్లి కూడా చేసుకోవచ్చును. ఛీ! ఈ పెళ్లి యింత వైభవంగా కడతేరింది! మళ్ళీ పెళ్లి—కన్యలకే వివాహాలు కాని ఈ రోజుల్లో వివాహిత, గర్భిణి అయిన తను మళ్లీ పెళ్లి చేసుకోగలగడం అసంభవం.

ఇంకా జీవించాలని కోరుకోవడంలో అర్థం లేదు. దారులన్నీ మూసుకొని పోయాయి. ఆశలన్నీ అడుగంటేయి. ఈ సమాజంలో ఆడదై పుట్టేకంటె అడవిలో మ్రానై పుట్టం మంచిది.

'ఇప్పుడేం చెయ్యాలి?' అన్న ప్రశ్న ఆమె హృదయంలో పుట్టి శరీరంలో నరనరాలకూ వ్యాపించింది. రైలు బెజవాడవైపు శరవేగంతో పోతోందని తోచగానే ఆమె గుండె 'జల్లు' మంది. లేచి రెండడుగులు నడిచి మళ్లీ వెనక్కివచ్చి తన స్థానంలో కూర్చుంది. హఠాత్తుగా తండ్రి జ్ఞాపకం వచ్చేడు. "నాన్నా" అని ఆమె హృదయం ఆక్రోశించింది. ఇంతలో, కళ్ళు మిరుమిట్లు గొల్పేటట్లు ఆకాశాన్ని చీల్చుకొని, ఒక మెరుపు మెరిసింది. వెంటనే బ్రహ్మాండం బ్రద్దలయ్యే శబ్దంలో పిడుగు పడింది. చూస్తూండగానే, వర్షంలో తడిసిన తాటిచెట్టు పచ్చని ఆకులు 'భగ్గు' మని మండి, అగ్నిజ్వాలలు ఆకాశానికి ప్రాకేయి. "ఈ వరసచూస్తే, రైలు బెజవాడ చేరేటట్లు లేదు" అన్నాడు, జానక్కి ఎదురుగుండా బల్లమీద కూర్చున్న వృద్ధుడు ఆలోచనగా.

జానకి మెదడులో మెరుపు మెరిసింది. "ఈ వరసచూస్తే, రైలు బెజవాడ చేరేటట్లు లేదు" - ఈ రైలు బెజవాడ చేరకపోతే? - ఈ రాత్రి, ఎప్పటికీ తెల్లవారకపోతే? - ఈ ప్రయాణం అనంతమైతే? - అదొక్కటే తాను ప్రస్తుతం ఉన్న విషమస్థితికి పరిష్కార మార్గం.

ఇంతలో గుభేలుమని ధ్వని - వంతెన విరిగిపడింది. కన్నుమూసి తెరిచేలోగా రైలుపెట్టెలన్నీ, ఒకదానివెనుక ఒకటి, గట్లు తెగగొట్టి మహోధృతంగా పారుతున్న వాసంతీనదీ ప్రవాహంలో పడి కొట్టుకొని పోయాయి.

ఒక గంటక్రిందట, గుడ్సుబండి, - ఆ వంతెనమీదనుంచి సురక్షితంగా వెళ్లింది. అప్పుడు నదిలో మోకాలిలోతు నీళ్లుకూడా లేవు

★


## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టరు)

తెల్ల వెండ్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అవి తాత్కాలికము. మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు బలమిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar (H Bagh).